

గొప్ప విద్యా సంస్థగా వైఎస్సార్ ఏఎఫ్‌యూ

వైఎస్సార్ ఏఎఫ్‌యూ దేశంలోనే గొప్ప విద్యా సంస్థగా నిలుస్తుందని ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి అన్నారు. -8లో




పన్నెండేళ్లకే.. నూరేళ్లు నిండాయి

స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లిన బాలుడు (12) నీట మునిగి ప్రాణాలను కోల్పోయి తల్లిదండ్రులకు విషాదాన్ని మిగిల్చాడు. ఈ సంఘటన కడపలో జరిగింది. -8లో

గరిష్టం/కనిష్టం
36.4/21.2

వాతావరణం

జిల్లాలో శనివారం 21.2 - 36.4 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 3.7 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.
- కడప అగ్రికల్చర్



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

YSR జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 86888 30051 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెట్ ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ మీకు కావలసిన ఇసుక క్వాంటిటీని నేరుగా ఇసుక రీచ్ వద్ద తగినంత అమౌంట్ చెల్లించి పొందగలరు.
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

11-02-2024

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
కడప	రూ. 775/-	మైదుకూరు	రూ. 920/-
కమలాపురం	రూ. 615/-	పులివెందుల	రూ. 760/-
ప్రొద్దుటూరు	రూ. 690/-	జమ్మలమడుగు	రూ. 625/-
బద్వేల్	రూ. 1,105/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 93981 89034

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు
జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

న్యూస్‌రీల్

వైఎస్సార్‌సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్‌గా సురేష్ బాబు



కడప కార్పొరేషన్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కడప, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గాల రీజనల్ కో ఆర్డినేటర్‌గా కడప మేయర్ కె. సురేష్ బాబు నియమితులయ్యారు. పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వివిధ పార్లమెంటు నియోజకవర్గాలకు, జిల్లాలకు బాధ్యతలు నిర్ణయించారు. సురేష్ బాబు ప్రస్తుతం వైఎస్సార్ జిల్లాకు పార్టీ అధ్యక్షులుగా ఉన్న విషయం విదితమే.



పి. రామసుబ్బారెడ్డి

- కర్నూలు, నంద్యాల పార్లమెంటు నియోజకవర్గాలకు వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్‌గా మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పి. రామసుబ్బారెడ్డి నియమితులయ్యారు.

ఏకగ్రీవ ఎన్నిక

కడప ఎడ్యుకేషన్: ఆంధ్రప్రదేశ్ స్కూల్ ఎడ్యుకేషన్ నాన్ టీచింగ్ అసోసియేషన్ ఎన్నికలను శనివారం డీఈఓ కార్యాలయంలో నిర్వహించారు. డీఈఓ, ఆర్‌జేడీ, సమగ్రశిక్ష, డిప్యూటీ కార్యాలయ బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. ఇందులో ఏపీ స్కూల్ ఎడ్యుకేషన్ నాన్‌టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా డీఈఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రమేష్, ప్రధాన కార్యదర్శిగా జూనియర్ అసిస్టెంట్ సాయి ఫణీంద్ర, గౌరవాధ్యక్షుడిగా మురళీమోహన్, కోశాధికారిగా వెంకట హరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ప్రయోగం.. సర్వం సిద్ధం

- నేటి నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్
- ఏర్పాట్లను సిద్ధం చేసిన అధికారులు

కడప ఎడ్యుకేషన్: విద్యార్థులకు పరీక్షల సమయం ఆసన్నమైంది.ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా నేటి నుంచి ఇంటర్ ప్రయోగ(ప్రాక్టికల్స్) పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 11 నుంచి 20వ తేదీ వరకు కొనసాగనున్నాయి. సంబంధిత ప్రాక్టికల్ పరీక్షలను రెండు స్పెల్స్‌లో నిర్వహించనున్నారు. ఇందులో మొదటి స్పెల్‌ను 11వ తేదీ నుంచి 15వ తేదీ వరకు 55 పరీక్షా కేంద్రాల్లో, రెండో స్పెల్‌ను 16 నుంచి 20వ తేదీ వరకు 36 పరీక్షా కేంద్రాల్లో జరుగుతాయి. ఈ రెండు స్పెల్స్‌కు సంబంధించి ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో 10,299 మంది విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలను రాయనున్నారు. ఇందుకోసం ఇంటర్ అధికారులు ఏర్పాట్లను సిద్ధం చేశారు.

నాన్‌జంబ్లింగ్ విధానంలో పరీక్షలు

జిల్లావ్యాప్తంగా 152 ప్రభుత్వ, ప్రైవేటు ఇంటర్ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ప్రథమ సంవత్సరంలో 16,177 మంది, ద్వితీయ సంవత్సరంలో 13,727 మంది విద్యనభ్యసిస్తున్నారు. ఇందులో ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 7781 మంది ఎంపీసీ విద్యార్థులు ఉండగా, 2448 మంది బైపీసీ విద్యార్థులు ఉన్నారు. వీరందరికి ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించనున్నారు. ఈ ఏడాది కూడా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు నాన్ జంబ్లింగ్ విధానంలో జరగనున్నాయి. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నారు. అలాగే కేంద్రాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని ఇప్పటికే సమన్వయ కమిటీ సమావేశాల్లో సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణకు 349 మంది సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఈ సారి ప్రాక్టికల్స్ పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. వీటిని ఇంటర్మీడియట్ బోర్డు ఉన్నతాధికారులు సైతం పర్యవేక్షణ చేసేలా ఏర్పాటు చేస్తున్నారు.



ప్రాక్టికల్ పరీక్షలకు సిద్ధం చేసిన కెమికల్స్

- ప్రాక్టికల్ పరీక్షలను ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు. ఇందులో ఉదయం పరీక్షల మార్కులను పరీక్ష అనంతరం 12 నుంచి 2 గంటలలోపు, మధ్యాహ్నం పరీక్షకు సంబంధించి సాయంత్రం 5 నుంచి 7 గంటల లోపు ఎగ్జామినర్స్ పేపర్‌ను వ్యాల్యూయేషన్ చేసి మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. పరీక్షల పర్యవేక్షణకు హాజరైన ఎగ్జామినర్ ఫోన్‌కు ఇంటర్ విద్యామండలి ఓటీపీని పంపిస్తుంది. దాని ఆధారంగా కళాశాలలోని కంప్యూటర్ ద్వారా వెబ్‌సైట్‌లోకి వెళ్లి మార్కులను నమోదు చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ మొత్తం సీసీ కెమెరా పర్యవేక్షణలో కొనసాగాలని బోర్డు ఆదేశించింది.



ప్రాక్టికల్ పరీక్షలు రాసే ఎంపీసీ విద్యార్థులు:	7781
బైపీసీ విద్యార్థులు :	2448
ఫస్ట్ స్పెల్ కోసం ఏర్పాటు చేసిన కేంద్రాలు:	55
సెకండ్ స్పెల్ కోసం :	36
పరీక్షల నిర్వహణకు ఏర్పాటు చేసిన సిబ్బంది:	349

పకడ్బందీగా ఏర్పాట్లు



జిల్లాలో ఆదివారం నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశాం. పరీక్షలు నిఘా మధ్య నిర్వహించేందుకు కేంద్రాల్లో సీసీ కెమెరాలు అమర్చాం . నాన్ జంబ్లింగ్ పద్ధతిలో జరిగే ప్రాక్టికల్ పరీక్షలకు రెండు స్పెల్స్‌లో 10,229 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఇందుకోసం 91 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశాం. – బండి వెంకటసుబ్బయ్య, ఆర్‌ఐవో, ఇంటర్ విద్య

బోర్డు నిబంధనలను అమలు చేయాలి



ఇంటర్ బోర్డు ఈ ఏడాది నుంచి కొత్త విధానాన్ని తీసుకొచ్చింది.ఇందులో భాగంగా ప్రాక్టికల్ పరీక్ష ముగిసిన వెంటనే ఏ రోజు మార్కులను ఆ రోజే ఎగ్జామినర్ కంప్యూటర్‌లో నమోదు చేయాలి. బోర్డు నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా అమలు చేయాలి. – రవి, ఇంటర్ విద్య, ఆర్‌జేడీ

ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించాలి



మాట్లాడుతున్న ఆచార్య కె. హేమచంద్రారెడ్డి

వైవీయూ: రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి ఉన్నత విద్య చదవాలని, సమకాలీన ప్రపంచంలో నైపుణ్యత గల యువతగా తయారవ్వాలని ఆకాంక్షించి రాష్ట్ర ప్రభుత్వం పలు సంస్కరణలు తీసుకొచ్చిందని ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె. హేమచంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం యోగివేమన విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ ఎస్.రఘునాథ్ రెడ్డి అధ్యక్షతన 'స్టూడెంట్స్ ఇంటరాక్టివ్ సమావేశం' విశ్వవిద్యాలయంలోని తాళ్లపాక అన్నమాచార్య సెనేట్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ 4 శాతం జీడీపీని విద్యారంగానికి ఖర్చు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. నాలుగేళ్లలో 73 వేల కోట్లు విద్యపై ఖర్చు చేశామని వివరించారు. ప్రతి విద్యార్థి ఉన్నతవిద్య చదవాలన్న ఆకాంక్షతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. ప్రతి విశ్వవిద్యాలయం విజన్‌తో పనిచేయాలన్నారు. పరిశ్రమలతో, సమాజంతో విద్యారంగాన్ని అన్వయించి నైపుణ్య ఆధారిత విద్య అందిస్తున్నామని తెలిపారు. వైవీయూ వీసీ ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ప్రగతిని వివరించారు. రిజిస్ట్రార్ ఆచార్య వైపీ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య హేమచంద్రారెడ్డి విద్యారంగ అభివృద్ధికి చేస్తున్న కృషిని వివరిస్తూ ఆయన ప్రొఫైల్‌ను సభ ముందు ఉంచారు. అనంతరం విశ్వవిద్యాలయం తరఫున చైర్మన్‌ను సత్కరించారు. వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్. షావల్లీఖాన్, వైఎస్ఆర్ ఏఎఫ్‌యూ రిజిస్ట్రార్ ఆచార్య ఇ.సి. సురేంద్రనాథ్ రెడ్డి, సీడీసీ డీన్ ఆచార్య రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

వైభవం..ధ్వజారోహణం



ధ్వజపూజ నిర్వహిస్తున్న అర్చకులు

కడప కల్చరల్: దేవతలారా రండి....కడప రాయుడు శ్రీ లక్ష్మి వెంకటేశ్వరుని బ్రహ్మోత్సవ వైభవాన్ని తిలకించండి అంటూ వేద పండితులు సకల దేవతలను ఆహ్వానించారు. తిరుమల తొలి గడప దేవునికడప శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఉదయం వేద పండితుల ఆధ్వర్యంలో ధ్వజారోహణం నిర్వహించారు. ఆలయ అర్చకులు మయూరం కృష్ణమూర్తి, తివిక్రమ్, కృష్ణమూర్తి తదితరులతోపాటు నూతన అర్చక బృందం ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ధ్వజపూజ నిర్వహించారు. గరుడిని చిత్రం గల పతాకాన్ని ధ్వజంపై ఎగురవేశారు.

కొడిముద్దల పంపిణీ

ధ్వజారోహణం సందర్భంగా భక్తులకు అందజేసే దీనిని గరుడుని ప్రసాదంగా కొడిముద్దలుగా పేర్కొంటారు. సంతానం లేని వారు ఈ ప్రసాదాన్ని స్వీకరిస్తే తప్పక ఫలం లభిస్తుందన్న విశ్వాసం ఈ ప్రాంత భక్తుల్లో ఉంది. దీంతో మహిళలు విశేష సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం అలంకరించిన తిరుచ్చి వాహనంపై స్వామిని ఊరేగించారు. సాయంత్రం స్వామికి ఊంజల్ సేవ నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో గాయకులు అన్నమయ్య కీర్తనలు ఆలపించారు. అనంతరం అదే వేదికపై హరికథ నిర్వహించారు. రాత్రి స్వామి వారిని చంద్రప్రభ వాహనంపై కొలువుదీర్చి మాడవీధుల్లో ఊరేగించారు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం 9.00 నుంచి 10.00 గంటలోగా సూర్య ప్రభ వాహనం, స్నపన తిరుమంజనం, సాయంత్రం ఊంజల్‌సేవ, అన్నమాచార్య కీర్తనల ఆలాపన, రాత్రి 8.00 గంటలకు పెద్ద శేష వాహనంపై స్వామి, అమ్మవార్ల ఊరేగింపు ఉంటుంది.



ప్రత్యేక అలంకరణలో స్వామి అమ్మవార్లు

నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు

ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

వల్లూరు: ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయడానికి ప్రభుత్వం చర్యలను చేపట్టిందని, అందులో భాగంగా నూతన విద్యుత్ సబ్ స్టేషన్లను నిర్మిస్తోందని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. వల్లూరు మండల పరిధిలోని దుగ్గాయపల్లె గ్రామంలో రూ 4 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను శనివారం వారు ప్రారంభించారు. శిలా ఫలకాన్ని ఆవిష్కరించిన అనంతరం రిబ్బన్ కట్ చేశారు. పూజలు నిర్వహించిన అనంతరం స్విచ్ ఆన్ చేసి విద్యుత్ సరఫరాను ప్రారంభించారు. వ్యవసాయానికి పగటి పూట 9 గంటల విద్యుత్ సరఫరా, పరిశ్రమలు, గృహ అవసరాలకు నిరంతరాయంగా విద్యుత్‌ను సరఫరా చేయడం కోసం ప్రభుత్వం అనేక చర్యలను చేపట్టిందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణంతో నాలుగు ఫీడర్ల ద్వారా చుట్టు పక్కల ప్రాంతాలకు విద్యుత్ సరఫరా చేయనున్నట్లు విద్యుత్ శాఖ ఎస్ఈ రమణ తెలిపారు. దుగ్గాయపల్లె, లేబాక, పెద్దపుత్త, కొప్పోలు గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరమని అన్నారు.

ప్రజల ముంగిటకు అన్ని సేవలు

ప్రజల ముంగిటకు అన్ని రకాల సేవలను చేరవేయడమే లక్ష్యంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి, ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. వల్లూరు మండలం తోల్లగంగనపల్లెలో రూ 43. 60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రూ 23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్ర భవనం, రూ 20.80 లక్షలతో నిర్మించిన వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం, వల్లూరులో రూ 23.94 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్ర భవనాలను శనివారం వారు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పారదర్శకంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలనే ధ్యేయంతో సీఎం వైఎస్ జగన్ తీసుకొచ్చిన సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలు సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి, ఉద్యాన సలహాదారు సంబటూరు ప్రసాద్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ వెంకట సుబ్బయ్య, మాజీ జెడ్పీటీసీ పచ్చారు వెంకటేసు, సర్పంచ్‌లు శ్రీనివాసులురెడ్డి, రాజన్న,పెద్దక్క,ఎంపీటీసీ గంగయ్య, పార్టీ నేతలు శంకర్ రెడ్డి, సిద్ధారెడ్డి, నాగిరెడ్డి,కిషోర్ కుమార్, ఓవీ సుబ్బారెడ్డి, శివ కుమార్ రెడ్డి, లోకేశ్వర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, రాఘవరెడ్డి, వెంకట్రామిరెడ్డి, హరికేశవరెడ్డి, చంద్రారెడ్డి, విశ్వనాథరెడ్డి, ఓ బుల్‌రెడ్డి, నాగ సుబ్బారెడ్డి, ఏఈ పవన్, ఏడీఏ నరసింహారెడ్డి, ఏవో సాయి జ్యోతి, డీఈఈలు భరణీ కృష్ణ, వెంకటేశ్వర్లు,సుబ్బారావు, ఏఈలు డి. జోసెఫ్, రామ లింగారెడ్డి, మారుతీ ప్రసాద్, భరత్ కుమార్ పాల్గొన్నారు.



దుగ్గాయపల్లె విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి తదితరులు



ఎన్నికలకు సమాయత్తం: కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ విజయరామరాజు

కడప సెవెన్‌రోడ్స్: సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సమాయత్తం కావాలని కలెక్టర్ విజయ్ రామరాజు పేర్కొన్నారు. శనివారం అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సాధారణ ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన వివిధ అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లాల కలెక్టర్లు, జేసీలతో సమీక్షించారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుంచి జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రవీణ్ చంద్, డీఆర్‌ఓ గంగాధర్ గౌడ్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూషలతో కలిపి కలెక్టర్ హాజరయ్యారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ విధి విధానాల మేరకు జిల్లాలో అన్ని కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు. వీసీ ముగిశాక జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశిత లక్ష్యం మేరకు.. జిల్లాలో అన్ని పనులను పూర్తి చేయాలన్నారు. పోలింగ్ స్టేషన్ల వద్ద వెబ్ కాస్టింగ్,మొబైల్ కనెక్టివిటీ వంటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఈఆర్వోలు, ఎస్‌ఐసీ అధికారి విజయ్ కుమార్, సీపీఓ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక కేంద్రాలపై దృష్టి సారించాలి: ఎస్పీ



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

కడప అర్బన్: రానున్న సార్వత్రిక ఎన్నికలకు పోలీస్ అధికారులు, సిబ్బంది సన్నద్ధం కావాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ పేర్కొన్నారు. వర్క్‌షాప్‌లో భాగంగా శనివారం స్థానిక 'పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో మైదుకూరు, బద్వేల్ అసెంబ్లీ నియోజకవర్గాల పోలీస్ అధికారులు,సిబ్బందికి ఎన్నికల నేపథ్యంలో కార్యాచరణ ప్రణాళికపై జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎలాంటి ఘటనలకు తావు లేకుండా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.ట్రబుల్ మాంగర్లు, రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) లోసారి సుధాకర్, ఏఆర్. అదనపు ఎస్పీ ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, మైదుకూరు డీఎస్పీ ఎస్.ఆర్. వంశీధర్ గౌడ్, సీఐలు, ఎస్ఐలు ఎలక్షన్ సెల్ అధికారులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కడప కోటిరెడ్డిసర్కిల్: ఏపీఎస్ ఆర్టీసీ కడప డిపోలో కడప పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పట్టణ, గ్రామాల్లోని లైట్ మోటారు వెహికల్ లైసెన్స్ కలిగిన డ్రైవర్లకు డ్రైవింగ్‌లో శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా ప్రజా రవాణాధికారి గోపాల్‌రెడ్డి తెలిపారు.



ప్రాణాలు తీసిన ఆన్‌లైన్ గేమ్


శివానందరెడ్డి (ఫైల్)

ఎర్రగుంట్ల : సెల్ ఫోన్‌లో ఆన్‌లైన్ గేమ్‌లు ఆడి భారీగా నష్టపోయి అప్పులు తీర్చాల్సి వస్తుందేమోనని భయపడి శివానందరెడ్డి (25) అనే యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం ఎర్రగుంట్లలో చోటుచేసుకుంది. ఎర్రగుంట్ల సీఐ ఈశ్వరయ్య తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని క్రాంతినగర్ కాలనీలో నివాసం ఉండే సంజీవరెడ్డి, ఈశ్వరమ్మలకు ముగ్గురు సంతానం. వీరిలో శివానందరెడ్డి బీటెక్ చదువుకున్నాడు. ఇతను సెల్ ఫోన్‌లో ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటుపడ్డాడు. దీంతో నిత్యం ఆన్‌లైన్ గేమ్‌లు ఆడుతూ భారీగా అప్పులు చేశాడు. అప్పులు తీర్చలేననే భయంతో ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి ఈశ్వరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

చెత్త మీద పడటంతో మహిళ మృతి


శ్రావణి కుమారి మృతదేహం

కొండాపురం : మండల పరిధిలోని దత్తాపురం పునరావాసకేంద్రంలో కొండల శ్రావణికుమారి(34) తన కలందొడ్డిలో గడ్డి వామి కిందభాగంలో చెత్తను పీకుతుండగా పై భాగం నుంచి చెత్త మీదపడటంతో ఊపిరి ఆడక అక్కడికక్కడే మృతి చెందింది. తాళ్లప్రొద్దుటూరు ఎస్ఐ జె. చంద్రశేఖర్ వివరాల మేరకు.. దత్తాపురం గ్రామానికి చెందిన కొండల చంద్రశేఖర్‌రెడ్డి భార్య శ్రావణి కుమారిలు పాడి పరిశ్రమతో జీవనం సాగిస్తున్నారు. శనివారం మధ్యాహ్నం వారి కలం దొడ్డిలో పశువులకు చెత్తను తీసుకువచ్చేందుకు వెళ్లింది. గడ్డి వామిలో కింది భాగంలో చెత్తను ఎక్కువ పీకకడంతో పై భాగం నుండి చెత్త ఒకేసారి మీదపడటంతో ఊపిరి ఆడక మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతురాలికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహాన్ని తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడ)
పత్రిక ప్రకటన

కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడ), కడప వారు (ప్రతిపాదన - 1) సర్వే నెం. 94 to 100, 101 P, 102 నుండి 107 వరకు, 237, 279 నుండి 281P వరకు, 288, 291 నుండి 293 వరకు, 296 నుండి 305 వరకు, 307 నుండి 310 వరకు, 317P, 320P, 321P, 322, 323P, 329 నుండి 340 వరకు, 342 నుండి 356 వరకు, 357 నుండి 361 వరకు, 365, 367 to 379, 381 నుండి 383P, వరకు, 396 నుండి 404 వరకు, 526 నుండి 528 వరకు, 407 నుండి 410 వరకు తాడిగొట్ల గ్రామం, చింతకొమ్మ దిన్నె (మం), కడపలో 1.48 చదరపు కిలో మీటర్ల పరిధిలో మరియు వాటి సరిహద్దులు ఇక్కడ షెడ్యూల్లో చూపించబడిన విధంగ మరియు ఇది కడప మునిసిపల్ కార్పొరేషన్ యొక్క G.O.Ms.No.39 MA&UD(H1) Dept., Dt: 21.03.2023 ద్వారా మంజూరు చేయబడిన జనరల్ టౌన్ ప్లానింగ్ స్కీమ్ (మాస్టర్ ప్లాన్) లో పారిశ్రామిక (వర్క్ సెంటర్) భూ వినియోగం కోసం ప్రతిపాదించబడింది, ఇప్పుడు నివాస భూ వినియోగం కోసం నియమించాలని ప్రతిపాదించబడింది మరియు (ప్రతిపాదన-2) సర్వే నెం. 229 నుండి 236 237P, 238 నుండి 244, 245 నుండి 247P, 248, 249, 327, 328, 323P తాడిగొట్ల గ్రామం, చింతకొమ్మ దిన్నె (మం), కడపలో 0.96 చదరపు కి.మీ. యొక్క G.O.Ms.No.39 MA&UD(H1) Dept., Dt:21.03.2023 ద్వారా మంజూరు చేయబడిన జనరల్ టౌన్ ప్లానింగ్ స్కీమ్ (మాస్టర్ ప్లాన్) లో పబ్లిక్ మరియు సెమీ పబ్లిక్ భూ వినియోగం కోసం ప్రతిపాదించబడింది, ఇప్పుడు నివాస భూ వినియోగం కోసం నియమించాలని ప్రతిపాదించబడింది. సదరు ఆమోదించ బడి ఉన్న భూ వినియోగ మ్యాప్ G.T.P.No:01/2024/KUDA (C.No.33/2020/KUDA(ANUDA) తాడిగొట్ల పంచాయత్ కార్యాలయం, కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయంలో అందుబాటులో వుంటుంది.

ప్రతిపాదన-1 కోసం సరిహద్దుల షెడ్యూల్ (CLU ఇండస్ట్రియల్ (వర్క్ సెంటర్ నుండి రెసిడెన్షియల్ యూజ్ జోన్ వరకు ఉపయోగించండి)

అంశం -1 (ABCDE)
ఉత్తరం: వాగు
దక్షిణం: కడప నుండి పులివెందుల రోడ్డు వరకు ఉంది.
తూర్పు: కె రాములమ్మ భూమి
పశ్చిమం: ప్రస్తుతం ఉన్న గ్రామ రహదారి

అంశం -2 (FGH)
ఉత్తరం: వాగు
దక్షిణం: ప్రస్తుతం ఉన్న గ్రామ రహదారి.
తూర్పు: ప్రస్తుతం ఉన్న గ్రామ రహదారి,
పశ్చిమం: ప్రస్తుతం ఉన్న గ్రామ రహదారి.

అంశం -3 (IJK)
ఉత్తరం: వాగు.
దక్షిణం: ప్రస్తుతం ఉన్న గ్రామ రహదారి.
తూర్పు: వాగు.
పశ్చిమం: ప్రస్తుతం ఉన్న గ్రామ రహదారి

అంశం -4 (LMNOPQ)
ఉత్తరం: కృష్ణాపురం గ్రామ భూములు
దక్షిణం: వాగు
తూర్పు: వాగు
పశ్చిమం: అది అంధ్రకుంట చెరువు & ఖాళీ భూమి

అంశం -5(RSTUVW)
ఉత్తరం: ప్రస్తుతం ఉన్న గ్రామ రహదారి
దక్షిణం: కడప నుండి పులివెందుల రోడ్డు వరకు ఉంది.
తూర్పు: ప్రస్తుతం ఉన్న గ్రామ రహదారి.
పశ్చిమం: వాగు & ఇతరుల భూమి

అంశం -6 (XYZAA)
ఉత్తరం:ల్యాండ్ ఆఫ్ సెయింట్ ఆంథోనీ ఇండస్ట్రీ మేనేజర్
సౌత్: ల్యాండ్ ఆఫ్ సెయింట్ ఆంథోనీ ఇండస్ట్రీ మేనేజర్
తూర్పు:ల్యాండ్ ఆఫ్ సెయింట్ ఆంథోనీ ఇండస్ట్రీ మేనేజర్
వెస్ట్: ల్యాండ్ ఆఫ్ సెయింట్ ఆంథోనీ ఇండస్ట్రీ మేనేజర్

అంశం -7 (BBCDDEE)
ఉత్తరం:కె శివానంద రెడ్డి & ఇతరుల భూమి
దక్షిణం: శివ కుమార్ భూమి.
తూర్పు: V.M.మధుకర్ రెడ్డి భూమి
పశ్చిమం: ఇప్పటికే ఉన్న రహదారి

ప్రతిపాదన-2 కోసం సరిహద్దుల షెడ్యూల్ (CLU పబ్లిక్ & సెమీ పబ్లిక్ యూజ్ నుండి రెసిడెన్షియల్ యూజ్ జోన్ వరకు)

అంశం -1 (ABCDEFGHIJK)
ఉత్తరం: కడప నుండి పులివెందుల రోడ్డు వరకు ఉంది.
దక్షిణం: జి నాగరాజు భూమి
తూర్పు: ప్రస్తుతం ఉన్న గ్రామ రహదారి
పశ్చిమం: కొప్పర్తి రెవెన్యూ గ్రామ భూములు

అంశం -2 (LMNO)
ఉత్తరం: ఎం చంద్ర శేఖర్, టి రామసుబ్బమ్మ, పి ఆది దేవుడు, రామ భూములు, సుబ్బయ్య, రామ సుబ్బారెడ్డి, బి సుబ్బరాయుడు, పి.సుబ్బారెడ్డి, డి.సునీల్ కుమార్, పి సుబ్బమ్మ, బి వెంకటరాజు శేఖర్, నాగి రెడ్డి ముడి రెడ్డి
దక్షిణం: కడప నుండి పులివెందుల రోడ్డు వరకు ఉంది.
తూర్పు: జి విశ్వనాథం భూమి, ప్రస్తుతం ఉన్న గృహాలు
పశ్చిమం: వాగు

సాధారణ ప్రజల నుండి అభ్యంతరాలు/సూచనలు ఈ నోటిఫికేషన్ ప్రచురించబడిన పదిహేను (15) రోజులలోపు ఈ కార్యాలయానికి సమర్పించాలి. నోటిఫికేషన్ ప్రచురించబడిన తేదీ నుండి పదిహేను రోజుల గడువు ముగిసిన తర్వాత ముసాయిదాను పరిగణనలోకి తీసుకుంటామని దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది.

సం/- వైస్ ఛైర్మన్, కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ

ఆర్.సి.నెం.320/2021/ఏ1 తేది: 09.02.2024

టెండర్ కమ బహిరంగ వేలము ప్రకటన

వై.యస్.ఆర్. జిల్లా గెజిట్ నెం.34/2023 నందు ప్రకటించిన నోటిఫికేషన్ ప్రకారము 2024-25 సంవత్సరమునకు గాను అనగా తేది. 01-04-2024 నుండి తేది. 31-03-2025 వరకు ఈ పురపాలక సంఘమునకు సంబంధించిన ఈ క్రింద తెలిపిన ప్రదేశములో ఫీజులు వసూలు చేసుకొనుటకు గుత్త హక్కు కొరకు తేది. 15-02-2024 గురువారము ఉదయం 10.30 గంటలకు కమిషనర్ [illegible] వేలము వేయబడును. వేలములో [illegible] ఎర్రగుంట్ల నగర పంచాయతీ పేరు మీద డిడి ని తేది. 14-02-2024 సాయంకాలం 5.00 గంటలకు లోపల సమర్పించవలెను మరియు [illegible] సర్టిఫికెట్ సమర్పించిన వారు మాత్రమే వేలములో పాల్గొనవలెను మరియు వేలంలో పాల్గొనవలసిన వారు ఫీజు పంక్తి రూ.5000/- (వాపసు ఇవ్వబడదు) చెల్లించవలెను. గుత్త వివరములకు ఆఫీసు వేళలలో ఆఫీసు నందు తెలుసుకొనవచ్చును.

వ. సం.	గుత్త వివరములు	గుత్త కాలము	వేలమునకు ముందు చెల్లించ వలసిన ధరావత్తు	రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ కార్యాలయం నుండి సమర్పించవలసిన [illegible] మార్కెట్ విలువల ప్రకారము	కమీషనర్/ మండల రెవెన్యూ సాల్వెన్సీ పత్రము (ఎర్రగుంట్ల నగర పంచాయతీ పరిధిలో గల వారికి) (సాల్వెన్సీ ఫీజు రూ.2000/-	కేంద్ర ప్రభుత్వ సేవ పన్ను ప్రభుత్వము వారి ఉత్తర్వుల మేరకు అప్పటికి అమలులో ఉన్న పద్ధెంటికి ప్రకారము
1.	కూరగాయల మార్కెట్	01.04.2024 నుండి 31.03.2025 వరకు	రూ. 5,00,000/- (డి.డి. మాత్రమే స్వీకరించ బడును.		రూ. 1,00,000/-	18%

అనుబంధము

దినము ఒకటికి ఫీజు వసూలు చేసుకొను రేట్ల వివరములు

1. కూరగాయలు మార్కెట్

వ.నెం.	వస్తువుల వివరములు	ప్రతిపాదిత ఫీజు రోజుకు
1	లారీలో వచ్చు వస్తు వస్తువులకు రోజుకు	80.00
2	ట్రాక్టరులో వచ్చు వస్తు వస్తువులకు రోజుకు	60.00
3	ఎద్దుల బండిలో వచ్చు వస్తు వస్తువులకు రోజుకు	15.00
4	ఆటోలో వచ్చు వస్తు వస్తువులకు రోజుకు	30.00
5	తోపుడు బండిలో వచ్చు వస్తు వస్తువులకు రోజుకు	25.00
6	పూల అంగళ్లకు రోజుకు (బస్టాండు ఆవరణములో వారికి)	40.00
7	[illegible] తయారు చేయుటకు రోజుకు	60.00
8	నగర పంచాయతీ పరిధిలో లోడ్ మరియు అన్‌లోడ్ చేయు వాహనములకు (ట్రిప్పు నుండి వసూలు చేయవలెను)	
	ఎ) ట్రక్కులకు మరియు ఇతర వాహనములకు	60.00
	బి) భారీ వాహనములకు	100.00
9	బస్టాండు పరిధిలో గల [illegible] అంగళ్లకు రోజుకు	70.00
10	గంపకి (పుచ్చి వరకు)	10.00
11	బస్టాండు వెనుక గల [illegible] షాపుల నెల గుత్త	4000.00
12	బస్టాండు వెనుక గల [illegible] షాపుల నెల గుత్త	4500.00
13	బస్టాండు వెనుక గల [illegible] షాపుల నెల గుత్త (4 షాపులు)	5000.00
14	మున్సిపాలిటీ స్థలం కాకుండా ప్రైవేట్ స్థలంలో లేదా రూములలో [illegible] వ్యాపారం నెల గుత్త	5000.00
15	మున్సిపాలిటీ స్థలం కాకుండా ప్రైవేట్ స్థలంలో లేదా రూములలో [illegible] వ్యాపారం రోజు గుత్త	200.00

(గమనిక: [illegible] గుత్తేదారు ధరావత్తు పోగా మిగిలిన లీజు మొత్తమును లీజు దక్కించుకున్న నాటి నుండి 03 రోజులలోపు చెల్లించవలెను. [illegible] ధరావత్తు మొత్తమును [illegible] చేసుకొని లీజు రద్దు పరచబడును అని తెలియచేయడమైనది.)

సం/- కమిషనర్
ఎర్రగుంట్ల నగర పంచాయతీ

(సకాలంలో పన్నులు చెల్లించండి పురపాలిక అభివృద్ధికి తోడ్పండి)

దేశంలోనే గొప్ప విద్యా సంస్థగా వైఎస్సార్ ఏఎఫ్‌యూ

- ఏపీ ఉన్నతవిద్యామండలి ఛైర్మన్ ఆచార్య కె. హేమచంద్రారెడ్డి
- ఘనంగా డాక్టర్ వైఎస్ఆర్ ఏఎఫ్‌యూ 4వ వార్షికోత్సవం



మాట్లాడుతున్న ఏపీ ఉన్నతవిద్యామండలి ఛైర్మన్ ఆచార్య కె. హేమచంద్రారెడ్డి


కళాకృతుల ప్రదర్శనను తిలకిస్తున్న ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి తదితరులు

ఏఎఫ్‌యూ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దార్శనికతతో ఏర్పాటైన డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి మరిన్ని మౌలిక వసతులు కల్పిస్తే దేశంలోనే గొప్ప విద్యాసంస్థగా నిలుస్తుందని ఏపీ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య కె. హేమచంద్రారెడ్డి పేర్కొన్నారు. కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయం 4వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య బానోతు ఆంజనేయప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.సి. సురేంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2020లో ఏర్పాటైన విశ్వవిద్యాలయం అతి తక్కువ సమయంలోని చక్కటి ప్రగతి సాధించిందన్నారు. రాష్ట్ర విభజన అనంతరం జేఎన్ ఏఎఫ్‌యూ హైదరాబాద్‌కు పరిమితం కాగా, నూతన రాష్ట్రంలో దాని కొరత తీర్చేందుకు ప్రత్యేక కోర్సులతో స్పెషలైజ్డ్ యూనివర్సిటీగా కడపలో వైఎస్ఆర్ ఏఎఫ్‌యూ ఏర్పాటు చేశామన్నారు. విశ్వవిద్యాలయ విద్యార్థులు పలు పోటీల్లో జాతీయస్థాయిలో రాణించడం అభినందనీయమన్నారు. ఇప్పటికే విశ్వవిద్యాలయం సొంతభవనాల కోసం 110 ఎకరాల స్థలం కేటాయింపు జరిగిందని, త్వరలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేతుల మీదుగా విశ్వవిద్యాలయం శంకుస్థాపనతో పాటు సొంత భవనాలు సమకూర్చుకుంటుందని పేర్కొన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు అందరూ ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహిస్తే చక్కటి ప్రగతి సాధ్యమవుతుందన్నారు. వైఎస్ఆర్ ఏఎఫ్‌యూ ప్రపంచస్థాయి ప్రమాణాలు కలిగిన విశ్వవిద్యాలయంగా రానున్న రోజుల్లో అవతరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గౌరవ అతిథిగా విచ్చేసిన వైవీయూ వీసీ ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థానాలకు చేరుకోవాలని సూచించారు. డాక్టర్ వైఎస్ఆర్ ఏఎఫ్‌యూ వీసీ ఆచార్య బానోతు ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ఆహ్లాదకరమైన వాతావరణంలో నడుస్తోందన్నారు. ప్రత్యేక కోర్సులు కలిగిన విశ్వవిద్యాలయాన్ని ఎంపిక చేసుకోవడం ద్వారా విద్యార్థులు విజయం సాధించారన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఇ.సి. సురేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో ఉన్న వసతులు, సౌకర్యాలతోనే విద్యార్థులు అద్భుతమైన విజయాలు సాధించారన్నారు. విద్యార్థులకు సరైన మార్గనిర్దేశం చేస్తున్న అధ్యాపకులను ఆయన అభినందించారు. త్వరలోనే సొంతభవనాలను సమకూర్చుకుంటామని పేర్కొన్నారు. అనంతరం వివిధ పోటీలు, క్రీడల్లో రాణించిన విద్యార్థులకు ట్రోఫీలు, మెడల్స్, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో అతిథులు మొక్కలు నాటి నీరుపోశారు. అలాగే విశ్వవిద్యాలయ విద్యార్థులు ఏర్పాటు చేసిన స్కల్ప్చర్, పెయింటింగ్, ఆనిమేషన్, కళాకృతులు, ఫొటోగ్రఫీ ప్రదర్శనను వారు ప్రారంభించి తిలకించారు. కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్‌కుమార్ రెడ్డి, సూపరింటెండెంట్ పవన్‌కుమార్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైవీయూలో అధ్యాపకులకు పదోన్నతులు


పదోన్నతులు పొందిన అధ్యాపకులతో వీసీ, రిజిస్ట్రార్ తదితరులు

వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయంలో ఐదుగురు అసోసియేట్ ప్రొఫెసర్లు ప్రొఫెసర్లుగా పదోన్నతులు పొందారు. ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య, ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి వారిని అభినందించారు. ప్రొఫెసర్లుగా ఎంపికైన వారిలో జి. మెర్సీ విజేత (ఇంగ్లీషు), ఎల్. మాధవి (మ్యాథమాటిక్స్), జి. పార్వతి (పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్), కె.ఎస్.వి. కృష్ణారావు (కెమిస్ట్రీ), రియాజున్నీసా (బయోటెక్నాలజీ అండ్ బయోఇన్ఫర్మాటిక్స్) ఉన్నారు. ఫైన్‌ఆర్ట్స్ విభాగానికి చెందిన డాక్టర్ కోట మృత్యుంజయరావు అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి అందుకున్నారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు


నిందితుడి వివరాలను వెల్లడిస్తున్న అర్బన్ సీఐ యుగంధర్

బద్వేలు అర్బన్ : స్థానిక సిద్దవటం రోడ్డులోని బియ్యం దుకాణంలో ఈ నెల 5న జరిగిన చోరీ ఘటనలో నిందితుడిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ.2.40 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. శనివారం స్థానిక అర్బన్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను అర్బన్ సీఐ పి.యుగంధర్ వెల్లడించారు. మున్సిపాలిటీ పరిధిలోని గుంతపల్లె ఎస్సీ కాలనీకి చెందిన గాలిపోతు రవి ఓ రైస్ మిల్లులో డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగించేవాడు. ఇతను పట్టణంలోని పలు బియ్యం దుకాణాలకు రైస్ మిల్లు ద్వారా బియ్యం సరఫరా చేస్తుండేవాడు. ఈ క్రమంలో స్థానిక సిద్దవటం రోడ్డులోని పఠాన్ చిన్నమౌలాలికి చెందిన బియ్యం దుకాణంలో కూడా బియ్యం సరఫరా చేసేందుకు వెళ్లిన సమయంలో మౌలాలి ధాన్యం కొనుగోలు చేసిన వ్యక్తులకు డబ్బులు చెల్లించాలన్న ఉద్దేశంతో దుకాణంలో రూ.2.40 లక్షల నగదును భద్రపరిచేది రవి గమనించాడు. అదే రోజు రాత్రి దుకాణానికి ఉన్న తాళం పగులకొట్టి అల్మారాలో దాచి ఉంచిన నగదును చోరీ చేశాడు. ఉదయాన్నే చోరీ జరిగినట్లు గమనించిన మౌలాలి అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టి శనివారం ఎన్‌జీఓ కాలనీ సమీపంలో నిందితుడిని అరెస్టు చేశారు. అలాగే ఇదే నిందితుడు మరొక కేసులో చోరీ చేసిన 11 గ్రాముల బంగారు వస్తువులను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో అర్బన్ ఎస్ఐ ఎం.సత్యనారాయణ, కానిస్టేబుళ్లు వీర మోహన్, సుబ్బయ్య, రాజమోహన్‌రెడ్డి, హరి, నరసింహ, వీణ తదితరులు పాల్గొన్నారు.

పన్నెండేళ్లకే.. నూరేళ్లు నిండిపోయాయి!

దేవుని కడప చెరువులో స్నేహితులతో ఈతకు వెళ్లి బాలుడి మృతి



బాలుడి మృతదేహం (ఇన్‌సెట్) మహమ్మద్ (ఫైల్‌ఫొటో)

కడప అర్బన్ : తన స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లిన బాలుడు (12) నీట మునిగి ప్రాణాలను కోల్పోయి తల్లిదండ్రులకు, బంధువులకు విషాదాన్ని మిగిల్చాడు. ఈ సంఘటన కడప నగర శివార్లలోని చిన్నచౌక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఖలీల్‌నగర్‌కు చెందిన మహబూబ్, ఆయేషాలకు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులున్నారు. సంతానంలో చివరి వాడైన మహమ్మద్ (12) శనివారం మధ్యాహ్నం తన స్నేహితులతో సరదాగా దేవుని కడప చెరువు వద్దకు ఈతకు వెళ్లాడు. అక్కడికి వెళ్లిన తరువాత ఈత రాకపోవడంతో నీటమునిగి గల్లంతయ్యాడు. వెంటనే సమాచారం అందుకున్న చిన్నచౌక్ పోలీసులు, అగ్నిమాపక అధికారులు, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని వెతికారు. పాతాళ భైరవి అనే పరికరంతో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి 7 గంటల సమయంలో మహమ్మద్ మృతదేహం లభ్యమైంది. తల్లి ఆయేషా తన కుమారుడి మృతదేహంపై పడి బోరున విలపించింది. చిన్నచౌక్ ఎస్ఐ మహమ్మద్ రఫీ, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

ఉపాధ్యాయులు మెచ్చిన ఉత్తమ అధికారి వెంకటకృష్ణారెడ్డి


మోడల్ స్కూల్స్ జేడీ వెంకటకృష్ణారెడ్డిని అభినందిస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

కడప ఎడ్యుకేషన్ : పాఠశాల విద్య కడప ప్రాంతీయ సంయుక్త సంచాలకులుగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తూ ఏపీ మోడల్ స్కూల్, సీబీఎస్ఈ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్‌గా వెళుతున్న మార్తల వెంకట కృష్ణారెడ్డికి శనివారం వివిధ ఉపాధ్యాయ సంఘాలతోపాటు స్కౌట్ అండ్ గైడ్స్ ఉపాధ్యాయులు, మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్ ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. దాదాపు 5 సంవత్సరాల పాటు ఆర్‌జేడీగా విద్యాభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు విశేష కృషి చేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, అధికారులందరికి మార్గ నిర్దేశం చేయడంలో ఆయనకు సాటి మరొకరు లేరన్నారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో తనకు సహకరించిన విద్యాశాఖ అధికారులతోపాటు అన్ని విభాగాల అధికారులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ కొండూరు జనార్దన్, ప్రధానోపాధ్యాయుడు మడితాటి నరసింహారెడ్డి, వేణుగోపాల్‌రావు, అనంతపురం వైఎస్సార్‌సీపీ నాయకుడు ఓబులపతి, కడప వైఎస్ఆర్‌టీఎఫ్ నాయకుడు ప్రసాద్‌రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రేఖ, జిల్లా స్కౌట్ అధికారులు వెంకటసుబ్బయ్య, శంకర్‌రెడ్డి, బాలసుందరం, లక్ష్మీకర్ తదితరులు పాల్గొన్నారు.


పరిశోధనాత్మక దృక్పథం అలవరుచుకోవాలి

ఘనంగా ప్రారంభమైన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన


జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో మాట్లాడుతున్న ఆర్‌జేడీ రాఘవరెడ్డి

బద్వేలు అర్బన్ : విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే పరిశోధనాత్మక దృక్పథం అలవాటు చేసుకోవాలని పాఠశాల విద్య రీజినల్ జాయింట్ డైరెక్టర్ వై.రాఘవరెడ్డి పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో రెండు రోజుల పాటు జరగనున్న జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను శనివారం జిల్లా విద్యాశాఖాధికారి ఎం.అనురాధ, సమగ్రశిక్ష ప్రాజెక్టు అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య విద్యార్థి సైతం గొప్ప శాస్త్రవేత్త కాగల మేధస్సును కలిగి ఉంటాడని, ఆ దిశగా విద్యార్థులు ప్రయత్నించి సమాజానికి అవసరమైన సాంకేతికను అందివ్వాలని కోరారు. సైన్స్ పట్ల విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడంతో పాటు ప్రోత్సాహం అందించేందుకు ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎం.అనురాధ, సమగ్రశిక్ష ప్రాజెక్టు అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ పూర్వపు దినాలలో అనాగరికంగా ఉన్న మనం ఈ రోజు శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఎంతో అభివృద్ధి సాధించి ముందుకు సాగుతున్నామని, దీని వెనుక ఎంతో మంది శాస్త్రవేత్తల కృషి దాగి ఉందని అన్నారు. ఎస్‌సీఈఆర్‌టీ విశ్రాంత ప్రొఫెసర్ బి.ఎస్.పి.రాజు, సెంట్రల్ అబ్జర్వర్ మహిమ కార్తికేయలు మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలు బాలశాస్త్రవేత్తల నుండే ప్రారంభమవుతాయని, ఆ దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. జిల్లా నలుమూలల నుండి దాదాపు 150 సైన్స్ ప్రాజెక్టులు ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్నాయి. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మహేశ్వర్‌రెడ్డి, వైజ్ఞానిక ప్రదర్శన కన్వీనర్ జి.వెంకటసుబ్బారెడ్డి, వైవీయూ ప్రొఫెసర్ వెంకటరామిరెడ్డి, ఎంఈఓలు చెన్నయ్య, రఘురాములు, ప్రమీల, సునీల్‌కుమార్, రామచంద్రారెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కమిటీ కన్వీనర్లు పాల్గొన్నారు.

జనసేన నుంచి 50 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక


జనసేన నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా

కడప కార్పొరేషన్ : కడప నగరంలోని 50వ డివిజన్‌లో జనసేన పార్టీ నుంచి 50 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. శనివారం స్థానిక సాయిపేటలోని మఠం బడి వద్ద వైఎస్సార్‌సీపీ 50వ డివిజన్ ఇన్‌చార్జి కట్టమీద రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వారు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారిని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్‌బాషా కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం డిప్యూటీ సీఎం మీడియాతో మాట్లాడుతూ టీడీపీ, జనసేన అనైతిక పొత్తును ప్రజలు స్వాగతించడం లేదన్నారు. టీడీపీని అధికారంలోకి తేవడానికే జనసేన పార్టీ పెట్టినట్లు ఉందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ తు.చ తప్పకుండా అమలు చేశారని, అన్ని వర్గాల వారికి మేలు చేసేలా పథకాలు ప్రవేశపెట్టారన్నారు. దీనికి యువత పెద్ద ఎత్తున ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో సవరం ప్రవీణ్, దాసరి సుమంత్, విజయ్, శివనాగ, దుర్గా, చరణ్, రేవంత్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకురాలు నారాయణమ్మ పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరి ఆత్మహత్యాయత్నం

మదనపల్లె : వేర్వేరు ఘటనల్లో ఇద్దరు ఆత్మహత్యాయత్నానికి పాల్పడి స్థానిక జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కురబలకోట మండలం అడవి కొత్త ఇండ్లుకు చెందిన హరినాథ్ కుమారుడు అశ్వర్థ(25) కుటుంబ సమస్యలతో శనివారం పురుగుమందు తాగాడు. అదేవిధంగా రామసముద్రం మండలం ఎలకపల్లెకు చెందిన వెంకటప్ప కుమారుడు నరసింహులు(35) కుటుంబ సమస్యలతో పురుగుమందు తాగాడు. ఆయా ఘటనల్లో గమనించిన కుటుంబ సభ్యులు బాధితులను 108 అంబులెన్స్ వాహనంలో మదనపల్లె ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారు. సంబంధిత పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■ One Sitting: 10th/Inter (NIOS), MPC, BIPC, M'BIPC, CEC, HEC, కేవలం 5 పేపర్లు మాత్రమే authorised study centre, Sugan College, Near: Apsara Circle, Kadapa ✆ 9949393809, 8328358047, 9704040276

COACHING
■ Crescendo: 6వ తరగతి నుండి IAS, IIT, Medical. హాస్టల్ వసతి కలదు, తిరుపతి, సంప్రదించండి సెల్: 81794 67247.

REAL ESTATE

SITE FOR SALE
■ 15 Cents House Site for Sale at Kasirao Garden near C.P.I. Office, Agadi, Kadapa Town, Contact: 9030674864, 7780198311

TOLET
■ సింహపురి కాలని Opp.RTC బస్టాండ్, D.No.42/347-11 కడప టౌన్, 3 BHK నార్త్ & ఈస్ట్ కార్నర్, కార్ పార్కింగ్ ఆఫీసులకు, ఫ్యామిలీస్‌కు. ✆9440046190, 9398439598.

SERVICES

HOTEL FOR SALE
■ రాయచోటిలో రన్నింగ్‌లో ఉన్నా హోటల్ 250 కెపాసిటి, 2 ఫ్లోర్స్, 1 ఫ్లోర్ టేబుల్ సిట్టింగ్, 2వ అంతస్తు అరబిక్ స్టైల్, ఫర్నీచర్ + కిచెన్ Katlari అల్ మెటీరియల్ లభించును. ✆ 8501840136/38

MACHINARY FOR SALE
■ RAYMOND 5 Roller & 3 Roller Mill Good Condition For Sale Sri Devi Minerals. PH: 9952438688

BUSINESS OFFER
■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్‌ప్లేట్స్ & LED బిజినెస్ పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం ✆ 9310515624, 8800496710

■ స్త్రీ/పు. చిన్న పెట్టుబడితో ప్రాఫిట్ షేరింగ్ బిజినెస్ ద్వారా ప్రతి నెల 50,000/- ఆపైన ఫిక్స్‌డ్ సంపాదన పొందండి. 7013203996, 7981283606

HEALTH CARE
■ శ్రీ రంగ హాస్పిటల్ డా॥ రంగప్రసాద్ (18 సం॥ అనుభవం) (సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్) బి.పి. షుగర్, థైరాయిడ్, పెరాలసిస్, ఫైల్స్, షుగర్ పుండ్లు, జ్వరములు, అన్ని వ్యాధులకు స్కానింగ్ టెస్ట్ చూడబడును. పాత బస్టాండు, కడప శివాలయం ప్రక్కన. సెల్: 9014303128

NEURO
■ డా॥M.సుధాకర్‌రావు M.D(Gold Medalist) D.M. (Neurology) అన్ని రకముల మెదడు, వెన్నుపూస,నరముల జబ్బులు చూడబడును. సుధాకర్ న్యూరో క్లినిక్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి,0877-2250600,9949916060.

CHANGE OF NAME
■ I, WARSHINI KAKE (OLD NAME), R/O.H.NO. 2/225-A, B.S. NAGAR, RAJAMPET (T), (M), ANNAMAYYA (DT), A.P., HEREBY CHANGED MY NAME AS KAKE VARSHINI (NEW NAME) D/o. KAKE PENCHALAIAH.

■ I, CHINNABHEMU RUKMINAMMA (OLD NAME), R/O. H.NO.00, KOTHAPALLI(V), MANDARAM (P), RAJAMPET (M), ANNAMAYYA(DT), AP., HEREBY CHANGED MY NAME AS VELAKACHARLA RAMI REDDY GARI RUKMINAMMA (NEW NAME) W/O. VELAKACHARLA RAMI REDDY GARI VENKATA RAMANA REDDY.

■ I, Shaik Rizwan Ghouse Basha S/o Shaik Ghouse Basha (Old Name) R/of D.No.3/1416, Raja Reddy Street, Kadapa, A.P., Now I Changed my Name as Shaik Rizwan (New Name)

■ I, Satyavathi Sanivaram W/o Chinna Reddy Raghavendra Reddy (Old Name) R/of D.No. 4-78, Gollapalle Mylavaram (Ma), Y.S.R. Kadapa (Di.), A.P., Now I Changed my & My Husband Names Changed as Sanivaram Satyavathi W/o Chinna Raghavendrareddy (New Name)

■ I, Shaik Faridha Begum W/o Shaik Chandusman (Old Name) R/of D.No.1/4, Tallem Street, Dommara Nandyala (V.), Mylavaram (Ma.), Y.S.R. (Di.) A.P., Now I Changed my Name as Shaik Farida Begum W/o Shaik Chandusman (New Name)

■ I, Mandadi Veerasekhar Reddy (Old Name) R/of D.No. 2/44, Sunnapurallapalli (V.), Jammalamadugu (Ma.), Y.S.R.(Di.), A.P., Now I Changed my name as Mandadi Veerasekhara Reddy S/o Mandadi Vasudeva Reddy (New Name)

PASSPORT MISSING
■ I, Kogatam Umar Basha S/o Kogatam Imam Hussain R/of 14/114, Vengalareddypeta Street, Mydukur Road, Proddatur (To & Ma), YSR Kadapa (Di.), A.P. Passport No: E8675883 గల ఒరిజినల్ పాస్‌పోర్ట్ పోయినది. దొరికినవారు తెలుపగలరు ✆ 9985413999

WANTED
■ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ రికవరీ ఎగ్జిక్యూటివ్ కావలెను. అ: ఎదైనా డిగ్రీ జీతం: 15000 + ఇన్సెంటివ్స్ 12000, అప్సర సర్కిల్ ఓబుల్ రెడ్ కాంప్లెక్స్, కడప సంప్ర: 9866636493

■ JOB VACANCY: MAX PVT. LTD. Age: 18 to 45 yrs, Q:10th to Any Degree, Sal:18000/- to 25000/- (Work from available)✆ 8341277370

■ రామకృష్ణ గ్రూప్, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్ Cell: 6301053500, 9281452828

■ Wanted Teachers for the Following Posts Primary Teachers and Gent Warden Cont: T.K.R. High School Jammalamadudu. Cell: 9603737014

WANTED
Supervisor for N&N Dairy Farm Located at Badvel (Rekalakunta)
Qualification: Diploma/Degree in Animal Science
Experience: 0-3 Years
Languages: Telugu, English, Hindi
E-mail Your CV to dhathri3034@gmail.com
Contact No. 9840590356

■ ప్రభుత్వ సంస్థలో కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేయుటకు Attender, Computer Operator, Vocational Teacherలు Urgent gaa కావలెను. 9030626767, 8186060777.

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (tower-ac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, బోర్స్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ.18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244

■ పెస్ట్ కంట్రోల్ కంపెనీ నందు నాన్ లోకల్ వెళ్ళి సర్వీస్ చేయుటకు బాయ్స్ కావలెను. వెహికల్ తప్పనిసరి. జీతం : రూ. 15,000/-, అర్హత : 10th నుం ✆ 94945 69895

■ కష్టపడే వారు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటచేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ. 15000 - 40000, ఫ్రీ రూం+భోజనం HYD. PH: 7995365999.

■ గుంటూరు వద్ద అడ్వకేట్ ఆఫీసులో ఉండి పని చేయుటకు అనుభవమున్న డ్రైవరు మరియు జూనియర్ లాయరు కావలెను. రూము సౌకర్యం+జీతం 20-25వేలు ✆ 8106719134 / 9346928964

■ ఈ నెల 3వ వారంలో అమెరికా వెళుతున్న మాకు ఇంటి, వంట పనులు చేయుటకు ఆడమనిషి కావలెను. అమెరికా విజిటింగ్ వీసా కలిగినవారు మాత్రమే సంప్రదించగలరు ✆ 92904 15199

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో నర్సులు, కాంపౌండర్స్, టీటీ సూపర్‌వైజర్స్, ఆయాలు, భార్యాభర్తలు & గార్డెన్ వర్క్ అవులను చూసుకొనుటకు కావలెను. ఫోన్: 9391036831, 9248585901.

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376.

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురితమయ్యే క్లాసిఫైడ్ ప్రకటనలు వివిధ వ్యాపార సంస్థలు, వ్యక్తులు అందిస్తున్నారు. ప్రకటనల్లో పేర్కొన్న అంశాలను నిర్ధారించుకోవాల్సిన బాధ్యత పాఠకులదే. [illegible] ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ కొరకు సంప్రదించండి
9705907418
9705944423
9010223797
9010072409